# రింతాడ పంచాయతీలో వీధిలైట్ల ఏర్పాటు

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్ 11:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడా పంచాయతీలో ఈదుల బంధ మరియు తీముల బంధ గ్రామాలలో పంచాయతీ సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి మరియు పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్ కూటమి నాయకులు మరియు వైసీపీ నాయకుల సమక్షంలో వీధిలైట్లు ఏర్పాటు చేయడం జరిగింది. వారం రోజులలో గ్రామ పంచాయతీలో ఉన్న అన్ని గ్రామాలకు వీధిలైట్లు ఏర్పాటు చేయటం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాండురాజు, వైసిపి నాయకులు బొబ్బిలి వెంకటరావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా

# రూ.189 లక్షలతో వసతి గృహాలకు మరమ్మతులు

**జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్**

**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్ , (డిసెంబర్ 11) :** జిల్లాలోని 11 సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో సుమారు రూ.189 లక్షలతో మరమ్మతు పనులను చేపట్టనున్నట్టు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను కేటాయించినట్లు బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కలెక్టర్ తెలిపారు. 2024 %-% 25 ఆర్థిక సం.కు గాను జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లోని మేజర్ మరమ్మతు పనులకు రూ.150.81లక్షలు, మైనర్ పనులకు రూ.37.60 లక్షలు వెరసి రూ.188.41 లక్షల నిధులను ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. వసతి గృహాల మరమ్మతుల పనులను సకాలంలో పూర్తి చేసి, సమర్ధవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. పనుల నాణ్యతలో రాజీ పడకుండా వ్యయ ప్రభావానికి అనుగుణంగా, ప్రభుత్వ సూచనలను పాటించాలని అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. ఏపిఈడబ్ల్యూఐడిసి,పంచాయతీ రాజ్, రహదారులు భవనాల శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ, సర్వ శిక్ష అభియాన్, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు కార్యనిర్వాహక ఏజెన్సీలను గుర్తించి నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయించేలా బాధ్యత వహించాలని కలెక్టర్ అన్నారు. వసతి గృహాలలో అత్యవసర మరమ్మతు పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని తెలిపారు. నివాసానికి అనుకూలంగా ఉన్న వసతి గృహాలను క్షుణ్ణంగా పరిశీలించి, మరమ్మతులు చేపట్టా లని అన్నారు. పాక్షిక మరమ్మతుల పనులను ప్రాధాన్యతా క్రమంలో చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సకల సదుపాయాలతో వసతి గృహాలను తీర్చిదిద్దాలని కలెక్టర్ ఈ మేరకు అధికారులకు సూచించారు. మరమ్మతులు ఖరారు చేయబడి అమలుచేసిన తర్వాత వాటిని భవిష్యత్తులో మరమ్మతుల ప్రతిపాదనలలో చేర్చకూడదన్నారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లోని మరమ్మతులను కేటాయించిన నిధులతో పూర్తి చేయాలని, నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని, అడ్మినిస్ట్రేటివ్ అనుమతులకు లోబడి చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రౌండ్ రియాలిటీ ఆధారంగా ఏదైనా తుది మరమ్మత్తు పని సక్రమంగా లేకపోయినా, మరమ్మత్తులు లేని చోట పనులు చేపట్టినా ఏ.ఎస్. డబ్ల్యూ.హెచ్.డబ్ల్యూ.ఓ సంప్రదింపులతో కార్యనిర్వాహక సంస్థ అమలు నుండి పనులను మినహాయించాలని కలెక్టర్ అన్నారు. డి.ఎస్.సి.డబ్ల్యూ, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ సంబంధిత వసతి గృహాల్లో పనులు చేపట్టక ముందు, తదుపరి స్థితుల ఫోటోలను తీసి సమర్పించాలని పేర్కొన్నారు. అన్ని వసతి గృహాల మరమ్మతు పనులు ఈ నెలాఖరు నాటికి పనులు పూర్తి చేసి, బిల్లులను అప్‌లోడ్ చేయాలని సూచించారు. మరమ్మతు పనులలో నాణ్యత పాటించాలని, పనులు అసంపూర్తిగా చేయవద్దని కోరారు. ఎటువంటి సమస్యలు వచ్చినా అధికారులు బాధ్యత వహించాలని సూచించారు. వసతి గృహాల మరమ్మత్తు పనులు ప్రారంభం నుంచి పనులు పూర్తి అయ్యే వరకు మొత్తం ప్రక్రియ సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి బాధ్యత వహించాల్సి ఉంటుందని, మరమ్మతు పనులను క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో వివరించారు.



## ఈనెల14న. నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు

**జిల్లా కలెక్టర్ ఎ. ఎస్ .దినేష్ కుమార్**



**పాడేరు, పాడేరు పెన్ పవర్ డిసెంబర్.11** ఈనెల 14 తేదీన జిల్లాలో నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేసారు. జిల్లాలోని 16 మండలాలలో పాడేరు డివిజన్ పరిధిలోని అనంతగిరి,అరుకువ్యాలీ, డుంబ్రిగుడ,హుకుంపేట, పాడేరు,జి.మాడుగుల, చింతపల్లి, జి.కె. వీధి, కొయ్యూరు,రంపచోడవరం డివిజన్ పరిధిలో రంపచోడవరం,దేవీపట్నం, గంగవరం,రాజవొమ్మంగి, వై.రామవరం,మారేడిమిల్లి, అడ్డతీగల మండలాల్లో ఉన్న 84 నీటి వినియోగదారుల సంఘాలకు అసాధారణ సర్వసభ్య మండలి సమావేశం నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ మేరకు జిల్లా గెజిట్ నోటిఫికే షన్ విడదుల చేసామని పేర్కొన్నారు.నిర్దేంచిన గ్రామాలలో నిర్వహిస్తున్న సమావేశ వేదిక వద్దకు ఉదయం 8.00 గంటలకు చేరుకోవాలని తెలియజేసారు. ముందుగా ప్రాదేశిక నియోజక వర్గం సభ్యులను ఎన్నుకుంటారని పేర్కొన్నారు. అనంతరం మధ్యాహ్నం 3.00 గంటల నుండి 5.00 వరకు నీటి సంఘాల అధ్యక్షులను ఉపాధ్యాక్షులను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. నీటి సంఘం ఓటు హక్కు కలిగిన భూ యజమానులు అసాధారణ సర్వ పరిధిలో సభ్య సమావేశంలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ కోరారు .

# తాగునీటికి అంతరాయం



● జోన్-4 పరిసర ప్రాంతాలకు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్,డిసెంబరు 11. :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ జోన్ 4 సూర్యాబాగ్ పరిధిలో మెయిన్ పైప్ లైన్ లీకు అయినందున మరమ్మతులు పనులు జరుగుటవలన నేడు పాతనగరం 35వ వార్డు నుండి 39వ వార్డులలో ప్రజలకు తాగునీటికి అంతరాయం కలుగుతుందని నీటి సరఫరా విభాగం కార్యనిర్వాహక ఇంజనీరు మురళీకృష్ణ బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.జోన్-4 సూర్యాబాగ్ పరిధిలో గల పాతనగరం 35వ వార్డు నుండి 39వ వార్డులలో పండావీధి, ప్రసా ద్ గార్డెన్స్ కల్లుపాకలు, మంతవారివీధి, రంగిరీ జువీధి, గన్నేరువీధి, జబ్బరితోట,గోడా రిగోతు లు, కొత్త అగ్రహారం, పెయిన్ దొర పేట, కుంచు మాంబ గుడి, విపర్తివారి వీధి, చిన్నంవారి వీధి, టౌన్ హాల్ రోడ్డు, సోల్జర్ పేట, కోట వీధి, ఫెర్రీ రోడ్డు, చిలకపేట జంక్షన్ మరి యు గంగులవారి వీధి ఇంకా తదుపరి ప్రాంత ములకు మెయిన్ పైప్ లైన్ లీకు అయినందున దానిని మరమ్మ త్తులు చేయు నిమిత్తం నేడు అనగా డిసెంబరు 12వ తేదీ గురువారం జోన్-4 సూర్యాబాగ్ పరిసర ప్రాంతాలకు తాగునీరు సరఫరా నిలిపి వేయబడునని కార్యనిర్వాహక ఇంజినీరు తెలిపారు. కావున తాగునీటి సరఫరాకు కలుగు అంతరాయానికి చింతిస్తూ జీవీఎంసీ కమిషనర్ తరఫున నగర ప్రజలు సహకరించవలసిందిగా కోరడమైనదని కార్యనిర్వాహక ఇంజనీరు మురళీకృష్ణ తెలిపారు. మెయిన్ పైప్ లైన్ లీకు మరమ్మతులు పూర్తి అయిన వెంటనే యథావిధిగా నీటి సరఫరాను పునరుద్ధరించి సరఫరా చేయబడునని ఆయన తెలిపారు.

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభం





**ఎన్ఏడి, పెన్ పవర్, డిసెంబర్ 11 :** విశాఖపట్నం మద్దిలపాలెంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయంలో పూజా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, శాసనమండలి సభ్యురాలు మరియు వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి, మాజీఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, ఇతర ప్రజా ప్రతినిధులుతో కలసి పాల్గొన్నారు. వీళ్ళతోపాటు వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు మరియు డా.బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు పేడాడ రమణికుమారి కూడా ఉన్నారు.

## వేద పాఠశాల విద్యార్థులకు..





**దేవస్థానం ఈవో త్రినాధరావు చేతుల మీదుగా దుప్పట్లో పంపిణీ**

**సింహాచలం, పెన్ పవర్, డిసెంబర్ 11 :** శ్రీ వరహాల లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో బుధవారం శ్రీ స్వామివారి దేవస్థానానికి చెందిన విద్యా సంస్థలు, వేద పాఠశాల విద్యార్థులకు నాదస్వర విద్యార్థులకు సంస్కృత ఉన్నత పాఠశాలలో చదువుతున్న హాస్టల్ విద్యార్థులకు కామాక్షి సేవా సంఘం వారు నారాయణ సేవా దళం వారు విద్యార్థులకు ఆలయ కార్యనిర్వాహణాధికారి వి. త్రినాధరావు చేతుల మీదుగా దుప్పట్లో పంపిణీ చేశారు. విద్యార్థులకు దుప్పట్లో పంపిణీ చేసిన సేవా సంఘాల వారిని కార్యనిర్వహణాధికారి త్రినాధరావు అభినందించారు.

# 13 న వైఎస్సార్సీపీ ఆధ్వర్యం లో రైతుల తో ర్యాలీ

:కురుపాం నియోజకవర్గంలో రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరిన మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్ప శ్రీవాణి..

**కురుపాం /జియ్యమ్మవలస: పెన్ పవర్, (డిసెంబర్-11):**రాష్ట్రంలో రైతు సమస్యల పరిష్కార మే లక్ష్యం గా వైఎస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షులు వై. యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఈ నెల 13 వ తేదిన రైతుల సమస్యలే పరిష్కార లక్ష్యం ర్యాలీ నిర్వహిస్తున్నట్లు కురుపాం మాజీ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్ప శ్రీవాణి, వైఎస్సార్సీపీ మన్యం జిల్లా అధ్యక్షులు పరీక్షిత్ రాజ్ తెలిపారు. ఈ మేరకు బుధవారం గోడ పత్రిక ను వారు చిన్నమేరంగి లోని తమ నివాసంలో విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 13 వ తేదీన శుక్రవారం రైతులంతా ర్యాలీ గా వచ్చి పార్వతీపురం కలక్టర్ కార్యాలయానికి ఉదయం 10 గంటలకు చేరుకోవాలన్నారు. రైతుల సమస్య లే పరిష్కార లక్ష్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు..



## తూఫాను బాధిత రైతులకు సంఘీభావంగా పోర్టు వాకర్స్





**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, డిసెంబర్ 11.** :ఇటీవల సంభవించిన తుఫాను కారణంగా నష్టపోయిన రైతులకు అక్కయ్యపాలెం పోర్ట్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ సంఘీభావం తెలియజేసింది. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. ప్రసాదరావు బిచ్చగాడు వేష ధారణలో రైతులకు సంఘీభావం తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభు త్వాలు రైతులకు రైతు భరోసా మరియు రుణ మాఫీ, రైతు భీమ పథకాలు అమలు చేస్తున్న ప్పటికీ లబ్ధిదారులకు సకాలంలో అందకపో వడంతో వ్యవసాయంలో రైతులు నష్టపో తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ఆధునిక పనిముట్లు సబ్సిడీతో సమకూర్చి ఆ పంట చేతికి రాగానే సరియైన గిట్టుబాటు ధర వచ్చే విధంగా ప్రభుత్వాలు కృషి చెసి వ్యవసా యమే మెరుగని విధంగా ప్రజలకు భరోసా కల్పించాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

## శిల్పారామం వేదికగా చేనేత వస్త్ర

- ప్రదర్శన 14 రోజుల పాటు
- ఏపీ శిల్పారామం సొసైటీ సీఈవో వి. స్వామినాయుడు



**భీమిలి, పెన్ పవర్ డిసెంబర్ 11 :** మధురవాడ పరిధిలో ఉన్న శిల్పారామంలో ఈ నెల 13 నుంచి 26వ తేదీ వరకు 14 రోజుల పా టు రాష్ట్ర చేనేత వస్త్ర ప్రదర్శనను నిర్వ హించ నున్నట్లు ఏపీ శిల్పారామం సొసైటీ సీఈవో వి. స్వామినాయుడు బుధవారం ఓ ప్రకటనలో తెలి పారు. 13వ తేదీ ఉదయం గం.11.00 లకు ఎక్స్ పో ప్రారంభోత్సవం జరుగుతుందని పేర్కొ న్నారు. వివిధ రాష్ట్రాల నుంచి ఉత్పత్తుదారులు వచ్చి తమ ఉత్పత్తులను అమ్మకానికి ప్రదర్శిం చనున్నారని వెల్లడించారు.చేనేత వస్త్ర కళాకా రులకు తమ ఉత్పత్తులను మధ్యవర్తుల ద్వారా కాకుండా నేరుగ అమ్ముకొనేందుకు, మన రాష్ట్ర సంస్కృతిని ప్రజలలో ప్రాచుర్యం కల్పించుటకు ఆంధ్రప్రదేశ్ శిల్పారామం సొసైటీ ఆధ్వర్యంలో భారత ప్రభుత్వ అభివృద్ధి కమిషనర్ సౌజన్యం తో ఆంధ్ర ప్రదేశ్ శిల్పారామం సొసైటీ చేనేత మేళా - రాష్ట్ర చేనేత వస్త్ర. ప్రదర్శన నిర్వహి స్తున్నట్లు పేర్కొన్నారు. స్థానిక శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా వస్త్ర ప్రదర్శన కార్యక్రమం 13వ తేదీ ఉదయం 11.00 గంటలకు ప్రారంభమవుతుందని వివరించారు..జిల్లా ఇన్చార్జి మంత్రి, పర్యాటక, సంస్కృతి %డ% సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి, స్థానిక ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, అధికా రులు కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో భాగస్వామ్యమై వస్త్ర ప్రదర్శనను విజయవంతం చేయాలని సీఈవో ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు.

## చిక్కుడుపాలెం శ్రీ శివశక్తి క్షేత్రం-భూగర్భ శివాలయంలో శివ పంచాక్షరి నామ స్థూప నిర్మాణానికి శంకుస్థాపన...





**నాతవరం పెన్ పవర్ (డిసెంబర్ 11):**మండలం లో గల చిక్కుడుపాలెం గ్రామంలో శ్రీ శివ శక్తి క్షేత్రం శివాలయంలో బుధవారం శివ పంచాక్షరి నామ స్థూప నిర్మాణంకు శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర మాట్లాడుతూ ఈ పుణ్యక్షేత్రంలో గల దేవాలయం లో 63 దేవాలయాలు,120 ఉపాలయాలు,150 కి పైగా దేవతామూర్తులతో ప్రపంచంలోనే అతి పెద్ద పుణ్యక్షేత్రంగా పేరు గావిస్తుందన్నారు.ఈ దేవాలయాన్ని మరింత అభివృద్ధి కోసం తమ వంతు సహాయసహకారాలు అందిస్తామని చెప్పారు. ఆలయ ధర్మకర్త,పూజారి సీతారామశర్మ మాట్లాడుతూ. 5 కోట్ల సార్లు ఓ నమఃశివాయ అని కాగితాలపై రాసి స్థూపం ఏర్పాటు చేసే ముందు అందులో వేయడం జరుగుతుందన్నారు.ప్రతీ ఒక్కరు ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ ధర్మకర్త పోలుపర్తి శ్రీనివాసరావు,మండలం జనసేన పార్టీ అధ్యక్షులు వెలగల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## మీ ఆగ్రహం,ఆవేశం అసెంబ్లీలో చూపిస్తే శభాష్ అనే వాళ్ళం...!

ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు కు ....:ఆదివాసీ పార్టీ సూటి ప్రశ్న



**కొయ్యూరు,పెన్ పవర్ డిసెంబర్ 11:86** మీ ఆగ్రహం,ఆవేశం అసెంబ్లీలో చూపిస్తే శభాష్ అనే వాళ్ళం అని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజుని ఉద్దేశించి అన్నారు.అసెంబ్లీలో మాట్లాడవలసిన ఎమ్మెల్యే మండల పరిషత్తు సర్వసభ్య సమావేశాలలో లేదా మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వాన్ని ఎండకట్టడం, అధికారులు మీద ఆగ్రహించడం ఒకింత తనకు తాను చులకన చేసుకోవడమే అవుతుందని,ఇక్కడ అధికారులకు పై అధికారులు ఉంటారు,ఆ అధికారులకు పై అధికారులు ఉంటారు కదా,ఆ అధికారులకు పైన ప్రభుత్వం ఉంటుంది కదా,మీ బాస్ జగన్మోహన్ రెడ్డి శాసనసభకు వెళ్ళవద్దంటే మీరు వెళ్ళడం మానేస్తున్నారు కదా, అలానే అధికారులకు కూడా బాస్ లు ఉంటారని గమనించాలి.మీరు ఎలా ఉంటున్నారో,వారు కూడా అలానేఉంటున్నారు.సర్పంచ్,ఎంపీటీసీల ప్రోటోకాల్ గురించి మీరుమాట్లాడుతున్నారు.ఎమ్మెల్యేగా మీకే ప్రొటోకాల్ లేదు.మీ అధికారాలు అధికార పార్టీబాధ్యులులాగేసుకొంటున్నారు. ఇవన్నీ మీరు ఇక్కడకన్నా అక్కడే అంటే అసెంబ్లీలోనే మాట్లాడితే బాగుంటుందని, మీరు ఇక్కడ మాట్లాడటం వల్ల పనికిమాలినవాడి దగ్గర కూడా మీరు చులకనవుతున్నారని,మీ విధులు,బాధ్యతలు సక్రమంగా పాటించండండని,ఉద్యోగులు తమ విధులు సక్రమంగా నిర్వహించకపోతే జీతం కట్ చేస్తారు కదా లేదా క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారు కదా మన ఎమ్మెల్యే తన విధులను,బాధ్యతలను సక్రమంగా నిర్వహించకుండా జీతం ఎలా తీసుకొంటున్నారని ఉద్యోగులు అంటున్నారని,మీ విధులు, బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తే అధికారులు కూడా ప్రొటోకాల్ అనే విధిని నిర్వహిస్తారు.మీ పని మీరు, వారి పని వారు చేస్తే మాకు పని ఉండదని ఆయన ఎద్దేవా చేసారు.

## సౌదీ అరేబియాలో నర్సింగ్ ఉద్యోగావకాశాలు కోసం దరఖాస్తులు కొరబడు చున్నవి

**పాడేరు,పెన్ పవర్ డిసెంబర్ 11** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్డీసీ), యూసఫ్ ఎంటర్ప్రైజెస్ సంయుక్త ఆధ్వర్యంలో బీఎస్సీ నర్సింగ్ చదివిన వారికి సౌదీ అరేబియాలో నర్సింగ్ ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారిణి పి. రోహిణీ మంగళవారం పత్రిక ప్రకటనలో తెలిపారు.18.నుంచి 40 ఏళ్లలోపు వయసుగల అభ్యర్థులు ఈ నెల 15 లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నెలకు రూ.78 వేల నుంచి రూ.89 వేలు, బెనిఫిట్ మెడికల్ ఇన్సూరెన్స్, ఇతర అలవెన్స్ ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు



9988853335, 9949927899 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు ప్రజలకు చేరువ దిశగా పనిచేయాలి...

ఎంపీడీవో ఏవివి కుమార్



**అనంతగిరి, పెన్ పవర్,(ప్రతినిధి) డిసెంబర్ 11 :** అనంతగిరి మండలంలో మండల ప్రజపరిషత్ కార్యాలయంలో జరిగే జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి విశాఖపట్నం వారి ఉత్తర్వులు మేరకు యుత డైరెక్టర్ ఏ పీ ఎస్ ఐ ఆర్ డి పి ఆర్ విజయవాడ వారి ఉత్తర్వులు మేరకు ఈనెల 12, 13వ తారీకుల్లో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగే రెండు రోజులు సమీక్షా సమావేశంలో 12 పంచాయతీల కార్యదర్శిలు,సర్పంచులు, గ్రామ సచివాలయ సిబ్బంది, హాజరుకావాలని ఏవివి కుమార్ తెలిపారు. అనంతగిరి, వెంగడ, ఎగువ శోభ, బొర్రా, టోకురు, పైనంపాడు, కొండిబ, వాలసి, లుంగపర్తి, గుమ్మ, పెదబిడ్డ, కోనాపురం, పంచాయితీల కు సంబంధించి మండలం లో మండల స్థాయి అధికారులు,గ్రామపంచాయతీ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ సచివాలయ సిబ్బంది లకు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు ప్రజలకు చెరువ చేయుట, పేదరికం రహిత సమాజం, ఆరోగ్యకరమైన గ్రామం, త్రాగునీరు కొరత లేని గ్రామం, పచ్చదనం పరిశు భ్రత, స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాల కల్పన, సామాజిక భద్రత, సుపరిపాలన, మహిళ స్నేహపూర్వక సమాజం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందుకు తగిన గ్రామపంచాయతీ సర్పంచులు మరియు సచివాలయ సిబ్బంది శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యే ముందు ఆధార్ కార్డు ఆధార్ కి లింక్ అయినా మొబైల్ నెంబర్ సమకూర్చుకొని హాజరవ్వాలని ఎంపీడీవో ఏవివి కుమార్ సూచించారు.

## అన్నదాతకు అండగా వైఎస్ఆర్ సీపీ కార్యక్రమం విజయవంతం చేయాలి

- అల్లూరి జిల్లా వైసిపి నేతలకు పిలుపునిచ్చిన ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు




**పాడేరు,పెన్ పవర్, డిసెంబర్ 11:**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఈ నెల 13 తేదీన పాడేరు జిల్లా కేంద్రంలో అన్నదాతకు అండగా వైయస్సార్సీపి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టరు వారికి రైతుల సమస్యలపై ర్యాలీగా బయలుదేరి వినతి పత్రం అందజేయుటకు అల్లూరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు, రైతులకు పాడేరు ఎమ్మెల్యే, అల్లూరి జిల్లా వైసీపీ అధ్యక్షులు మత్స్య రాస విశ్వేశ్వర రాజు పిలుపునిచ్చారు.మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని,కావున ఈ కార్యక్రమానికి అల్లూరి జిల్లా శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్సీ లు,మాజీ శాసన సభ్యులు, మాజీ పార్లమెంట్ సభ్యులు, మండల పార్టీ అధ్యక్షులు,జెడ్పీటీసీలు, ఎంపీపీ లు, ఎంపిటిసిలు, సర్పంచులు, వివిధ పదవుల్లో ఉన్న నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో తెలిపారు.

## చెక్కలమద్ది,గుమ్మిరేవుల నీటి సంఘాల ఎన్నికకు షెడ్యూల్ ఖరారు

మండల తహాశీల్దార్ టీ.రామకృష్ణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్ 11:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలో గుమ్మిరేవులు,చెక్కలమద్ది నీటి సంఘాల ఎన్నిక ఈ నెల 14న జరుగుతుదని మండల తహశీల్దార్ టీ.రామకృష్ణ తెలియజేశారు.ఈ సందర్భంగా బుదవారం ఆయన స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నీటి సంఘాల ఎన్నికల షెడ్యూల్ ను ప్రకటించారు. ఎన్నికల షెడ్యూల్ ను చెక్కలమద్ధి,గుమ్మీరేవుల పోలింగ్ కేంద్రాల్లో అంటించడం జరిగిందని చెప్పారు.ఇదివరకే నీటి సంఘాల ఎన్నికల ఓటరు జాబితాను ప్రకటించడం జరిగిందని తెలిపారు.ఈ ఎన్నికలకు సంభందించి పోలింగ్ అధికారులకు శిక్షణా తరగతులు కూడా నిర్వహించడం జరిగిందని తహశీల్దార్ తెలిపారు.14న పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం 8 గంటల నుంచే ఎన్నికల ప్రక్రియ మొదలౌతుందని కట్టుదిట్టమైన భద్రతా మధ్య నీటి సంఘాల ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సీతారాం, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ దుమంతి సత్యనారాయణ ఆర్ఐ మహదేవ్,వీఆర్వో వసుపరి లింగాలు పాల్గొన్నారు.

## భూ తగాదా..ఇరు కుటుంబాల ఘర్షణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్11:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో కొత్తగూడెం గ్రామంలో గడుతూరి వెంకట్రావు,మామిడి బాలయ్య పడాల్ మధ్య భూ వివాదం చోటు చేసుకునీ పరస్పర ఘర్షణలకు దారితీసింది.దీంతో తహసిల్దార్ టి.రామకృష్ణ బుధవారం కొత్తగూడెం గ్రామానికి వెళ్లి ఇరువర్గాలను కూర్చోబెట్టి భూ వివాదంపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.భూమి తగాదాలకు దిగి కొట్టుకోవడం మంచిది కాదని పరిష్కారం ఆలోచించుకోవాలని ఇరు కుటుంబాలకు తాహసిల్దార్ టి. రామకృష్ణ, ఎస్సై అప్పలసూరి సూచించారు.భూమి రికార్డులను పరిశీలించి భూ తగాదాను పరిష్కారం చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అప్పలసూరి,రీసర్వే డిప్యూటీ తహసిల్దార్ దుమంతి సత్యనారాయణ, వీఆర్వో లింగాలు తదితరులు పాల్గొన్నారు.

## వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాల యం





**విశాఖ ఉత్తరం,పెన్ పవర్, డిసెంబర్ 11. :** విశాఖపట్నం మద్దిలపాలెంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయంలో పూజా కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో విశాఖ పట్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు,మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ గారు,శాసనమండలి సభ్యురాలు మరియు వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షు రాలు వరుదు కళ్యాణి మాజీ ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు,కార్పొరేటర్లు,మాజీ కార్పొ రేటర్లు,వార్డు అధ్యక్షులు,ఇతర ప్రజా ప్రతినిధు లు తో కలసి పాల్గొన్న వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు మరియు డా.బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు పేడాడ రమణికుమారి

## "కిడ్నీరోగుల"తో ఎంపీపీ, ఎంపీడీవో "ముఖాముఖి"...!

- టెస్టింగ్ నిమిత్తం డ్రింకింగ్ వాటర్ శాంపిల్స్ సేకరణ




**కొయ్యూరు, పెన్ పవర్ డిసెంబర్ 11:**జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు బుధవారం ఎంపీపీ బడుగు రమేష్ బాబు, ఎంపీడీఓ ఎస్ కె వి ప్రసాద్ కలిసి మండలంలోని కొండగోకిరి పంచాయితీ పాడి గ్రామం వెళ్లి కిడ్నీ రోగులను కలిసి ముఖాముఖి మాట్లాడారు. వారికి కిడ్నీ సంబంధిత జబ్బులు రావడానికి గల కారణాలను తెలుసుకునేందుకు పలు వివరాలకై ఆరా తీశారు. అటుపై వెంటనే ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయి కృష్ణ ని పిలిచి గ్రామంలోని డ్రింకింగ్ వాటర్ శాంపిల్స్ సేకరించి వాటర్ టెస్టింగ్ కై పంపించారు. అటు తరువాత మండలంలోని గదబపాలెం పంచాయితీకి వెళ్ళి, ఆ గ్రామంలోని బాధితులతో మాట్లాడారు. ఒకవేళ వాటర్ టెస్టింగ్ లో వాటర్ వల్లే కిడ్నీ సంబంధిత వ్యాధులు వస్తున్నట్టు నిర్ధారణయితే,ఈ రెండు గ్రామాల్లో ఆర్వో వాటర్ ప్లాంటేషన్ మంజూరు చేయుటకు జిల్లాకలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని ఎంపీపీ బడుగు రమేష్ బాబు, ఎంపీడీవో ఎస్ కె వి ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తర ఎమ్మెల్యే మాట కూడా లెక్కలేదు

- ఎం.జీ.ఎం 7 హిల్స్ కార్మిక చట్టాలను తుంగలోకి తోక్కుతుంది




**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, డిసెంబర్ 11 :**ఎం.జీ.ఎం 7 హిల్స్ హాస్పిటల్ కార్మికులు ఎం.జీ.ఎం 7 హిల్స్ హాస్పిటల్ నుంచి డాబా గార్డెన్స్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ తీశారు అనంతరం కార్మిక శాఖ అక్కయ్యపాలెం హాజరయ్యారు.విశాఖ జిల్లా హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హోమ్స్ ప్రధాన కార్యదర్శి వై రాజు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుంచి పని చేస్తున్న కార్మికులను అక్రమంగా నోటీసులు ఇచ్చి తొలగించడం జరి గింది. అయితే గత నెల రోజుల నుంచి సెవెన్ హిల్స్ కార్మికులందరూ నిరసన తెలియజేస్తున్న యాజమాన్యం స్పందించకపోవడం లేబర్ డిపా ర్ట్మెంట్ సెక్షన్ 47 ప్రకారం యాజమాన్యానికి కార్మికుల ఉద్యోగాలు తొలగించే హక్కు లేదని చెప్పినప్పటికీ యాజమాన్యం కార్మిక చట్టాలను తుంగలోకి తోక్కుతుంది ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు చెప్పి నప్పటికీ యాజమాన్యం మొండి వైఖరి విడ నాడలేదు వెంటనే ప్రభుత్వం కలుగజేసుకొని కార్మికులకు సరైన న్యాయం చేయాలని తెలి యజేశారు,సి.ఐ.టి.యు కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ యాజమాన్యం కార్మికుల దగ్గర సంతకాలు సేకరిస్తూ అలాగే వారి సెల్ఫోన్ లా క్కోవడం జరిగింది. మహిళలని చూడకుండా అక్రమంగా ఫోటోలు తీసి గ్రూపులో పెట్టడం వారి కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయి ఈ విషయం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ ఎం.జీ.ఎం హాస్పిటల్ హెచ్.ఆర్ మేనేజర్ ని అరెస్టు చేయక పోవడం ప్రజాస్వామ్యానికి గొడ్డ లి పెట్టు అన్నారు.

ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కే నర్సింగరావు జగదంబా జోన్ సిఐటియుప్రధాన కార్యదర్శి చంద్రమౌళి సి.ఐ. టి.యు నాయకులు కే సంతోష్ కుమార్ ఎర్రి బాబు వీరితోపాటు పెద్ద మొత్తంలో 7 హిల్స్ హాస్పిటల్ కార్మికులు పసిపిల్లలను ఎత్తుకుంటూ నిరసనలో పాల్గొన్నారు.

# మందుల కొరత నివారణకు చర్యలు..!

### రాజేంద్రపాలెం పిహెచ్సిని ఆకస్మికంగా తనిఖీచేసిన డిఎం అండ్ హెచ్ ఓ



**కొయ్యూరు, పెన్ పవర్ డిసెంబర్11:**జిల్లాలోని వివిధ ఆస్పత్రులలో వీలైనంతలో మందుల కొరత నివారణకు తన వంతు చర్యలు తీసుకుంటున్నట్టు డి ఎం అండ్ హెచ్ ఓ జమాల్ బాషా తెలిపారు. బుధవారం రాత్రి ఆయన రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలోని రోగుల వద్దకు వెళ్లి స్వయంగా పరీక్ష చేశారు. ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాలు, జ్వరాల తీవ్రత, ఆసుపత్రిలో రోగుల సంఖ్య తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. సాధ్యమైనంతలో రోగులు మందుల కోసం బయట మెడికల్ షాపులకు వెళ్లకుండా చూడాలని, ఆసుపత్రి అభివృద్ధి నిధులను వెచ్చించి అవసరమైన మందులను కొనుగోలు చేసేలా తన వంతు చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. అటుపై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కొయ్యూరు గురుకుల పాఠశాల విద్యార్థి గెమ్మెలి గణపతిని స్వయంగా పరిశీలించి, ప్లేట్లెట్స్ తగ్గిపోవడానికి గల కారణాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అటుపై గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మోహన్ తో ఫోన్లో మాట్లాడి, బాధిత విద్యార్థిని చింతపల్లి ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం ఆసుపత్రిలోని రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ లావణ్య, ఇందిర, గురుకుల పాఠశాల హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మనసు దోచిన సుమధుర గీతాలు





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 11 :**కేవీఆర్ స్వర సంగీత్ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సినీ సంగీత విభావారి ఆద్యంతం అలరించింది. వీరేంద్ర యాదవ్, స్వర్ణ పాడిన ఇదేదో గోలగా ఉంది, కోటేశ్వరరావు, శైలజ పాడిన ఏం వానో తరుముతున్నది, మహ్మద్ ఖాన్, రంజిత పాడిన రబ్బరు గాజులు, చెన్నా తిరుమలరావు, స్వర్ణ పాడిన ఆకులు పోకలు ఇవ్వొద్దు, పావని తో పాడిన ఏమిటో ఇది ఏమిటో, శ్రీనివాస్, రాధ పాడిన భలేగ ఉందిరో, బాల కృష్ణ, రాధ పాడిన అందాలలో అహో వంటి గీతాలు ప్రభాకర్, ఆశ లత, వాసు, ఎమ్మెస్ మాధవ్, మెలోడీ సత్యనారాయణ, ఎస్ఎస్ఎన్ రాజు, చిరంజీవి, చంద్ర కళ, ఆంజనేయరెడ్డి ప్రజాధరణ పొందిన గీతాలు ఆలపించి సంగీత రస హృదయాల్ని కట్టిపడేశారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు వీరేంద్ర యాదవ్ ను విశాఖ సకల కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి చెన్నా తిరుమలరావు, కళా సంస్థల అధ్యక్షులు కొణతాల రాజు, జి. త్యాగరాజు, వివిధ కళా సంస్థల అధినేతలు ఘనంగా సత్కరించారు.

## అన్నదాతలకుఅండగా వైయస్సార్సిపి

### రైతు సమస్యలపై ర్యాలీకి తరలిరండి

### కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్ బాబు పిలుపు



**కొయ్యూరు, పెన్ పవర్ డిసెంబర్ 11:**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఈ నెల 13న జిల్లా కేంద్రంలో రైతు సమస్యలపై భారీ నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్టు, దీనికి రైతులు, పార్టీ నేతలు అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎంపీపీ బడుగు రమేష్ బాబు కోరారు. బుధవారం స్థానిక విలేకరులకు పంపిన ఒక ప్రకటనలో ఇలా తెలిపారు. జిల్లా కలెక్టరుకు రైతు సమస్యలపై ర్యాలీగా బయలుదేరి వినతి పత్రం అందజేయుటకుగాను జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు 'అన్నదాతకు అండగా వైఎస్ఆర్ సీపీ' కార్యక్రమం నిర్వహించనున్నారని వివరించారు. కావున ఈ కార్యక్రమానికి మండల వైఎస్ఆర్సీపీ నాయకులు, ఎంపిటిసిలు, సర్పంచులు, వివిధ పదవుల్లో ఉన్న నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అలాగే రైతులు విధిగా పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని ఎంపీపీ రమేష్ బాబు కోరారు.

## సెంట్రల్ పార్కో రక్షిత మంచినీటి ప్లాంట్ ను ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్





- కార్యక్రమంలో విశిష్ట అతిధులుగా వి.ఎం.ఆర్. డి.ఏ.చైర్మన్ ప్రణవ్ కమిషనర్ విశ్వ నాథన్
- విశాఖ సెంట్రల్ పార్క్ లో అందుబాటులోకి మ్యూజికల్ ఫౌంటెన్
- మరింత ఆహ్లాదాన్ని కలిగించేలా పార్క్ అభివృద్ధి

విశాఖ సెంట్రల్ పార్క్ ను మరింత ఆహ్లాద కరమైన వాతావరణం ఉండేలా చూస్తామని స్థానిక ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారు %ఎవీ=ణూ%ఎం.ఆర్.డి.ఏ. చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ గారు అన్నారు. బుధవారం ఉదయం ఆర్టీసీ కాంప్లెక్ ఎదురుగా ఉన్న విశాఖ సెంట్రల్ పార్క్ ను %ఎవీ=ణూ% ఎం.ఆర్.డి.ఏ. కమిషనర్ విశ్వనాథన్ గారు,ఇతర విభాగాల అధికారులు, సిబ్బంది తో కలిసి సందర్శించారు. పార్క్ లో ఉన్న వాకర్లతో మాట్లాడి అక్కడ ఉన్న సమ స్యలు తెలుసుకున్నారు. పార్క్ అంత పరిశీలిం చారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లా డుతూ దక్షిణ నియోజవర్గం లో వున్న అన్ని పార్కు అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. సెంట్రల్ పార్క్ లో మరిన్ని సౌకర్యాల కల్పన కు ప్రణాళిక రూపొందించామని అన్నారు. అనం తరం వి.ఎం.ఆర్.డి.ఏ.చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ అతి త్వరలో పార్క్ లో మ్యూజికల్ ఫౌంటెన్ ను పూర్తి స్థాయి లో అందుబాటులో కి తీసుకువస్తామని చెప్పారు. పార్క్ కి పిల్లల కోసం క్రీడ పరికరాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఓపెన్ జిమ్ పరికరాలు మరమత్తులు చేపట్టాలని ఆదేశించా రు. అనంతరం పార్క్ ఆవరణలో దివిస్ సంస్థ సి.ఎస్.ఆర్ నిధులతో ఏర్పాటుచేసిన రక్షిత మంచినీటి ప్లాంట్ ను ఎంఎల్ఏ వంశీ కృష్ణ శ్రీనివాస గారు, వి.ఎం.ఆర్.డి.ఏ. కమిషనర్ విశ్వనాథన్ గారితో కలిసి .వి.ఎం.ఆర్.డి.ఏ. చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సి ఇ భవాని శంకర్, డి ఎఫ్ ఓ శివాని, ఇతర సిబ్బంది, కూటమి పార్టీలకు చెందిన నాయకులు వానపల్లి గాయత్రి ఫణి కుమారి, స్టేట్ డైరెక్టర్ శ్రీమతి రూప , మహేష్ యాదవ్, నక్కా కనకరాజు, బాయిన సునీల్, వాకర్ల ప్రతినిధి పాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

## హిమోగ్లోబిన్ పరికర వినియోగం పై అవగాహన..





**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, (డిసెంబర్ -11):** హిమోగ్లోబిన్ పరికరాన్ని( ట్రూ హెచ్.బి డివైజ్) వినియోగించే విధానంపై రీ ఓరియన్టేషన్ శిక్షణా కార్యక్రమాన్ని వైద్య సిబ్బందికి జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించారు. వైద్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి జగన్మోహనరావు వైద్య బృందంతో బుధవారం శిక్షణలో పాల్గొని పలు సూచనలు చేశారు. రిగ్ నానో సిస్టం ఇండియా (ప్రై.లి) నుండి టెక్నికల్ ఇంజినీర్స్ డి.దుర్గాప్రసాద్,ఎస్.ఇమ్రాన్ శిక్షణను ఇచ్చారు.దీర్ఘకాలికంగా ఉపయోగించడం,సరైన క్రమ పద్ధతుల్లో వినియోగించకపోవడం వల్ల గానీ హిమోగ్లోబిన్ పరికరంలో కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్త వచ్చని అవి పునరావృతం కాకుండా ఉండాలంటే ట్రూ హెచ్.బి పరికరం ఉపయోగించే పద్ధతులు,తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు.ప్రిక్కర్స్ ఉపయోగించి చేతి వేళ్ళ నుండి రక్తాన్ని ఏ విధంగా తీసి పరికరంతో పరీక్ష చేయాలో కార్యాచరణ చేసి చూపించారు.అలాగే వైద్య సిబ్బంది చేత చేయించి పరిజ్ఞానాన్ని పెంపొందించారు.అనంతరం వివిధ ఆరోగ్య కేంద్రాల నుండి తీసుకు వచ్చిన సాంకేతిక సమస్యలున్న హిమోగ్లోబిన్ పరికరాలను టెక్నికల్ సిబ్బంది అక్కడే సరిచేసి సిబ్బందికి అందజేశారు.అవసరమైన వారికి కొత్త పరికరాలను అందజేశారు. డాక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ రక్తహీనత ను గుర్తించడంలో హిమోగ్లోబిన్ శాతం నివేదిక చాలా కీలకమని,గర్భిణీ,బాలింతలు కిశోర బాలికలకు వైద్య సిబ్బంది ట్రూహెచ్.బి పరికరంతో రక్త పరీక్షలు నిర్వహించే సమయంలో నిర్దేశించిన క్రమ పద్ధతులను అవలంబించాలని,వినియోగించిన తర్వాత వైద్య పరికరాలను జాగ్రత్త పర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిహెచ్ఎన్ఓ ఉషారాణి,డిపిఓ లీలారాణి, డిఎస్ఓ శంకర్, ఏఎన్ఎం, సిహెచ్ఓ(ఎంఎల్ హెచ్ పి)లు తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిల్ సమావేశంలో సమస్యలపై నినదించిన కెజిఆర్



**గాజువాక : పెన్ పవర్, డిసెంబర్ 11:** నాతయ్యపాలేం గ్రామం కు ఔట్లేట్ నిర్మాణం కొరకు మరియు ఈఎస్ఐహాస్పిటల్ నిర్మాణం వల్ల గ్రామం కు జరుగుతున్న నష్టం గురించి అనేక సార్లు నినదించారు. ఎజెండా లో అంశం లేనందున జీవీఎంసీ 69 వ వార్డు కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి కౌన్సిల్ నీ వాడిగా తన వాదనను వినిపించారు. సచివాలయం సిబ్బంది యొక్క పనులు మరియు వారి యొక్క సర్వీస్ ను ఎలా ఉపయోగించుకోవాలో కౌన్సిల్ సమావేశంలో విశదీకరించారు.

